*"జగన్నాథ రథ చక్రాలు వచ్చేస్తున్నాయని మేం నంబరపడ్డాం... ఎక్కడున్నా యవి? ఎందుకని రావటంలేదు? భూములు పంచండి, అస్తులు పంచండంటూ అరిచే వారంతా ఈ కొంపల గురించి మాట్లాడరే? వాటిమీద దాడి చేయరే?"*

*సమాజపు రాక్షస రథ చక్రాల క్రింద నలిగిపోయిన ఒకనాటి నవకుసుమం వేసే ఈ ప్రశ్నలకు జవాబులు ఏవీ, ఎవ రిస్తారు?*

# ఇదీ ప్రేమ కథే

— సంధ్యాలక్ష్మి

ఇంకా ఆమె తలెత్తనే లేదు.

అలా వంచుకునే ఉంది.

డజన్ల కొద్దీ కళ్ళు ఆమెను పరిశీలిస్తున్నాయని ఆమెకు తెలిసీ... భయంతోనూ... సిగ్గుతోనూ కాదు ఆమె తల వంచుకొంది.

సిగ్గా!

సిగ్గును ఆమె మరిచి దశాబ్దాలు గడిచాయి.

ఆమె నలా చూస్తుంటే కొంతమందికి ఆమెను అడ్డంగా రంపంతో కోసినా పాపం లేదనిపిస్తోంది.

జడ్జిగారి చేతిలో సుత్తి తీసుకొని ఆమె తల బ్రద్దలు చేయా లన్నంత ఆగ్రహంగా ఉంది.

అంత లాంటి ఘోర మేం చేసుంటుం దావిడ?!

అంతకు ముందు పి.పి. అరుపులు ఇంకా ఆ కోర్టు గదిలో మార్మోగుతున్నాయ్.

"ఇలాంటి చెదపురుగుల వల్లే నమాజం ఇలా తయారయింది" అని బలంగా చెప్పా డాయన.

"ఇలాంటి వారిని బహిరంగంగా ఉరి తియ్యాలి!" అంటూ నినదించే డాయన.

ఆమె ఇంకా తలెత్తనే లేదు.

తల ఎత్తినా, ఎత్తకున్నా ఆమె చాలామందికి ...ను. అంతేకాదు చాలామంది ఆమెకూ ...ను.

... ...ట్లు తొడుక్కున్న లాయర్ల ... టోపీలు పెట్టుకున్న అధికార్ల ...ందికి తెలును.

...ందరికీ తెలియాలి.

... ...యా తనకు తెలిసిరావాలి.

అ ...దామె వృత్తి!

ఆమె తన శరీరాన్ని ఇంత భారీగా పెంచకపూర్వం...

ఇంకా కన్నెపిల్లగానే ఉండి ఏవేవో కోర్కెలతో మొగ్గలా వికసిస్తున్నప్పుడు...

ఆమె మాంసం కొట్టులోకి వెళ్తున్న గొర్రెపిల్లను చూసి జాలిపడింది.

ఆ తరువా తెప్పుడూ ఆమె కలా జాలిపడే అవకాశం రాలేదు.

ఆమె తల భూమిలోనికి కూరుకుపోయినట్లుంది.

ఆమె మనను మెల్లగా ఈ గదుల్ని దాటి, ఈ మనుమల్ని దాటి ఇంకా ముందు కెళ్ళి ఓ చిన్నారి లేత బుగ్గల పసివాడి ముఖం దగ్గర ఆగింది.

వాడే... తన కొడుకే...

కొడుకంటే కొడుకే...

తనే పది నెల్లూ మోసింది.

వాడే - తన బిడ్డే - తన పేగు తెంచుకు పుట్టినోడే!

వా డలా ఎదిగి, తప్పటడుగుల నడుమ తననుఅలరించి, ఎగురుతూ ఎగురుతూ ఓసా రడిగేడు.

"అమ్మా నా న్నెప్పుడూ కనబడ్డే?"

అప్పుడూ... ఇలానే... తలనంత ఎవరో బలవంతంగా పాతాళంలోకి అదిమినట్లు...

ఏం చెబుతుంది?

ఎవరని చెబుతుంది?

వీ డ్నిలా ఈ రూపంలోకి రాకుండా మాంసపు ముద్దగానే ఉండగా ధ్వంసం చేయాలంటే ఎందుకని తాను తిరస్కరించింది.

ఏ... తను మాత్రం స్త్రీ కాదూ?

తనకి మాత్రం మాతృత్వం కావద్దూ?

"అది రాక్షసి. తల్లి కాదు... అయినా దీనికి పుట్టుండడు." ఏ మూలనుండో గాలి మోసుకొచ్చిన ఓ తరంగం.

అయినా...

ఏ శబ్దాలు వినిపించనీ...

ఆమె అలా తల వంచుకునే నిలబడి ఉంది.

"అమ్మా... అమ్మా... నేను, హరిత ప్రేమించుకున్నాం."

అవును. చిన్నవాడు. కొన్ని ఆటుపోట్లకు గురైనా, కొన్ని చిత్రహింస లనుభవించినా ఈ లోకం నంగతి తెలియనివాడు...

"అమ్మా... అమ్మా... ఎందుకు మాట్లాడవు?"

ఏం మాట్లాడాలి? ప్రేమంటే అది బజార్లో దొరికే వస్తువు కాదు.

ఎన్నెన్ని పోరాటాలు చేస్తే అందులో ఒకటో అరో కదా నఫలం...

అయినా తనువు నమ్ముకునే ఓ స్త్రీ బిడ్డని ప్రేమించిన ఆ త్యాగమయి ఎవ్వరెవ్వరు?

"హరిత!"

"ను వ్వెవరివో తెలిసీ..."

"అవును తెలిసే!"

నిట్టూర్పు...

"ప్రపంచం మారుతోంది!"

"అవునా?"

"నిజం మమ్మీ... నిజం అమ్మా... హరితా... నేనూ..."

"కానీ..."

"హరిత గురించి నీకు తెలియదు. ఎంత మంచిదని!"

"అలానా!"

ఆమె అలా శిలలా నిలబడి ఉంది.

ఆ ముఖం కరుడుగట్టిన రాతితో చెక్కిన శిల్పంలా ఉంది.

ఆమె నుదుటినుండి ఓ చెమట చుక్క రాలి ఎక్కడో ఇంకిపోయింది.

ఆమె కళ్ళలో ఏ కన్నీటి చుక్కా జాడ లేకుండా ఉంది.

ఆమె అలా నిలబడి ఉందే గానీ... ఆ శరీరంలోని ప్రతి అవయవమూ ఎంత ఉద్వేగానికి లోనై ఉందో ఆమెకే తెలును.

లావా బ్రద్దలు కానున్నదని ఎవరికి తెలుస్తుంది!

అయినా ఈ ప్రేమలు ఎంత త్వరగా ఆరంభం అవుతా యో, అంత త్వరగానూ అంతం



## ఏడుసార్లు

"మీ నియోజకవర్గం ప్రజలకి మీ రేం చేశారు సార్?"

"నాకు ఓటేసే మహద్భాగ్యాన్ని వాళ్ళకి వరుసగా ఏడుసార్లు కల్పించాను." నవ్వుతూ చెప్పా డా ఎం.పి. టోపీ నవరించుకుంటూ.

కె.సి. బాబు [నెల్లూరు]

అవుతాయ్. ఈ తరాని కంతా నూతనత్వం కావాలి. సంఘర్షణ కావాలి. లేకుంటే ఓ గౌరవప్రదమైన కుటుంబంలో నుండి వచ్చిన హరిత తన బిడ్డను ప్రేమించటం ఏమిటి?

"ఏ... వాళ్ళు మనుషులు కారా?"

"నా చిరుకోసం నే నేమైనా చేస్తా... అతని జన్మ అతనికి ప్రతిబంధం కాకూడదు."

ఎంతటి ఆత్మవిశ్వాసం...

నిజంగానే చిరు దరహాసం వాడిది.

ఎలా జత కలిసింది వీరికి?

ఈ జంట ఎంత కల్లోలం రేవనుందో కదా!

"అమ్మా... హరిత... నాకు చాలా సంతోషంగా ఉంది. కానీ మీకు తెలియదు. ఇది సాధ్యం కాదు."

"ఏం... ఎందుకు సాధ్యం కాదు. ఇది మా జీవితం. నిర్ణయించుకునేది మేం."

"కానీ మీ రిక్కడే బతకాలమ్మా!"

"బతుకుతాం. అయినా మిమ్మల్ని విమర్శించే ప్రపంచమేగా మిమ్మల్ని పోషిస్తోంది."

"హరిత... నిజంగానే దేశం మారుతుందా?"

"కానీ... మీరు... మీరు ఈ వృత్తినే మానెయ్యాలి."

"హరిత !"

ఆమె తల ఇంకొంచెం వంగింది...

"చిరూ! నువ్వు నన్ను ప్రేమిస్తున్నావు కదూ!"

"అవును."

"నిన్ను మీ అమ్మ ప్రేమిస్తుంది కదూ!"

"అవును."

"అయితే, నీకోసం నేను మావాళ్ళని వదులుకుంటాను."

"నాకు తెలుసు."

"నాకు తెలియాల్సిన విషయం మరోటుంది."

"ఏమిటది?"

"నీకోసం మీ అమ్మ ఈ వృత్తి మానెయ్యగలదా? ఆ మురికి కూపంలో ఉన్న అందరికీ విముక్తి ప్రసాదించగలదా?"

"... ... ..."

"ఏమిటి చిరూ మాట్లాడవు."

"మన ప్రేమకు ముందు ఇలాంటివి మాట్లాడుకోలేదు."

"కానీ చిరూ... మనిషిగా ఆలోచించు. మనం ప్రేమించుకోవటం ఎందుకు? మన ప్రేమవల్ల లోకానికి మేలు జరగాలి. మన ప్రేమవల్ల ఓ ఆశయం విజయం సాధించాలి."

"నన్నేం చెయ్యమంటావ్?"

"మీ అమ్మమీద వత్తిడి తెద్దాం."

"అంగీకరించకుంటే..."

నిశ్శబ్దం...

"ఇప్పుడు చెప్పను."

ఆమె తల వంచుకునే ఉంది.

తిరిగి ఎవరెవరో ప్రశ్నలు వేస్తున్నారు.

"అమ్మా... అమ్మా..."

"నువ్వు నన్ను ప్రేమిస్తున్నావు కదూ. నాకు తెలుసు. అందుకే ఓ విషయం అడుగుతా. నువ్వు కాదనవు. రేపటి నుండి ఈ జీవితం మన కొద్దు. ఇక్కడున్న వారందరూ స్వేచ్ఛా ప్రపంచంలోకి పోతారు. వారితో మనమూ, మనతో హరిత..."

"బాబూ! ఇది సాధ్యం కాదు."

"ఎందుకని?"

"అది మన చేతిలో లేదు."

"ఏం, ఎందుకు లేదు. నువ్వు 'ఊ' అంటే అన్నీ జరుగుతాయి. నువ్విలా చేయాలి. మన కీ బతుకొద్దు."

"నీకు తెలియదు నాన్నా!"

"నేను వినను. నీ వీ వృత్తి మానెయ్యాలి. ఈ నీచమైన బతుకును విడిచిపెట్టి రా. కూలి చేసుకుని బతుకుదాం."

ఎంతగా ఎదిగిపోయాడు బిడ్డ.

"నీకు వివరంగా చెబుతాను."

"నేను మరో మాట వినను."

"నీకేం జరగబోతుందో అర్థం కావటంలా."

"అయితే ఒక్క విషయం తెల్సుకో... నీ బిడ్డ కావాలో... వృత్తి కావాలో."

"చిరూ!"

పిలుపుకు అందకుండా...

"హరిత... నువ్వు చిరును ప్రేమించావా?"

"అవును."

"ఏమిటి నువ్వు ప్రేమించింది?"

"చిరంజీవిని."

"అదే. ఓ వేశ్య బిడ్డనే జాలితో, ఓ సంఘ సంస్కరణ చేస్తున్నానే పేరుకోసం. అందుకే నీ ప్రేమ బలహీనమైంది."

"ఏమిటి మీ ఉద్దేశం?"


"నువ్వు ప్రేమిస్తున్నానని అనకు. అది మోసం. నీకు ప్రేమే అవసరమైతే నా జీవితంతో ప నేమిటి?"

"ప్రేమించినంత మాత్రాన పని లేదా. మీరే జీవితం నుండి బయటకు రండి."

"కానీ నా ఇబ్బందులు మీకు తెలియవు."

"అన్నింటినీ ఎదుర్కొందాం."

"ఏ బలంతో ఎదుర్కొంటారు మీరు."




గ్రీసు దేశంలో ఆమధ్య ఒక చట్టం చేశారుట. అదేమిటంటే -

'ఏ ప్రైవేటు కంపెనీ వా రయినా తమ ఉద్యోగులకు గ్రీసు దేశపు ప్రధానికన్నా ఎక్కువ జీతం ఇవ్వకూడదు' అని.

మరి ఇండియా దటీజ్ భారత్‌లో ఇటువంటిది అవసరమా కాదా, చెప్పుము తిరుమలేశా!

"ఆత్మవిశ్వాసంతో..."

"మీకు తెలియదు. మీరు పిల్లలు."

"నాకు తెలుసు. మీరు మారరు. మీ కీ వృత్తిలోనే ఆనంద ముంది?"

"హరిత !"

"అవును. అందుకే చెబుతున్నాం. మీరు మీ కన్నబిడ్డను ప్రేమిస్తే, మా ప్రేమను అంగీకరిస్తే ఈ వృత్తి వదిలి బయటకు రండి... లేదా మేం మీ కో పాఠం నేర్పి మరీ వెళ్తాం."

"హరిత... ఆగమ్మా... నేను చెప్పేది వినండి."

"మేం వినాల్సింది ఒకటే మాట. అది మీ నికృష్టమైన ఈ వేశ్యా జీవితాన్ని వదిలేశా ననటం... కొత్త ప్రపంచంలోకి రండి. ఆదర్శంగా జీవించుదాం. ఈ తుచ్ఛమైన డబ్బూ, కోర్కెలూ - వీటినుంచి బయటపడండి. మీ తోడుగా మే ముంటాం... మా తోడుగా మీ రుందురు గాని... మన మీ ప్రపంచాన్ని జయించుదాం!"

గునపాలు దించేసి వెళ్ళాక...

ఆమె గుండె ఒక్కసారిగా ఎగిరిపడింది.

ఆమె నిలువెల్లా ఒక్కసారి వణికిపోయింది.

"అమ్మా...

ని న్నింకా ఇలా సంబోధిస్తున్నాను - నన్ను తొమ్మిది నెలలు మోసి, కని, పెంచావు కాబట్టి.

నా కింకో ఆశ కూడా ఉంది. నాకు జన్మ నిచ్చావు. కానీ నిన్ను ఒక్కసారి మాత్రం అడిగాను.

'నా కన్న తండ్రి' ఎవరంటూ.

ఆ రోజు చెప్పావు - ఆ ప్రశ్న ఇంకెప్పుడూ అడగొద్దని. కానీ హరిత న న్నే విషయం అడగకుండానే ప్రేమించింది. మా ప్రేమవల్ల ఓ మంచి జరగాలని ఆశించాం. ఇన్నాళ్ళుగా నువ్వు ఎలా జీవించినా భరించాను. నీ బిడ్డగా ఈ సమాజంలో అడుగడుగునా రాళ్ళ దెబ్బలే నాకు తగిలాయి.

మరి ఈ రోజు గౌరవప్రదంగా జీవించే అవకాశాన్ని నువ్వు తిరస్కరించావ్.

కన్నబిడ్డ కంటే నీ కా వృత్తి ఎక్కువైంది.

మా ప్రేమ ద్వారా వ్యభిచారాన్ని నిర్మూలించాల నుకొని ఓడిపోయాం... అందుకే వెళ్ళిపోతున్నాం.

మా మరణమైనా నిన్ను మార్చగలదనే ఆశతో!

ఈ రైలు చక్రాలు మా శరీరాల్ని కర్కశంగా ధ్వంసం చేస్తాయి.

తెగి పడ్డ మా శరీరాలు మా ప్రేమకు గుర్తులు...

నీలో ఇంకా ఏమైనా మానవత్వం మిగిలుంటే... ఇప్పటికైనా ఆ వృత్తి మానెయ్యి.

మా చావుకు కేవలం నువ్వు, నీ వృత్తి కారణం.

అమ్మా... నువ్వు నన్నేనా బలి తీసుకుంటున్నది.

మరో కన్నతల్లి బిడ్డను...

నే నీ కడుపులోకి ఏ క్షణాన ఆవిర్భవించానో నా కంటూ మిగిలింది శోకాలే... కానీ హరిత లాంటి పిల్లకు ఈ దౌర్భాగ్యం రావటం ఏమిటి?

ఇంతమంది క్షోభకు గురయి...

ఎందరో సంసారాలు కూలగొడుతున్న ఆ బతు కెందుకు?

ఎందు కమ్మా నీ కా వృత్తిమీద అంత ప్రేమ?



నీ మనను కరిగి...
మా చావుతో నువ్వు...
క్షణం క్షణం కుళ్ళి కుళ్ళి ఏడిచా కయినా ను వ్వీ మురికి కూపం నుండి బయటకు రాగలిగితే...
నా కా నమ్మకం లేదు.
నేను నీ బిడ్డనై ఉండను.
నాకు తండ్రే కాదు... తల్లి కూడా లేదు.
అందుకే నా జీవితం ఇలా ముగిసింది.
చిరంజీవి కాలేని ఓ అనాథ."
ఆమెలో ప్రకంపన మొదలై.
అలానే కొనసాగి...
నిలువెల్లా ఆవరించుకొని...
ఆమే ప్రకంపనగా మారి తలెత్తింది.

"అవును... నేను రాక్షసినే... నా హృదయం పాషాణమే. ఏ రోజు ఎవరు అర్థం చేసుకున్నారు కనుక. ఈ బతుకులో నిప్పులు పోసి, ఈ మాంసం ముద్దని ఖండ ఖండాలుగా నరికి విరజిమ్మిన వా రెవ్వరికీ లేని క్షోభ నాకే మరి...

ఓ న్యాయాధిపతీ... నా బిడ్డ మొండాన్ని తెంచిన రైలు... నా హరితను పొట్టన పెట్టుకున్న రైలు నామీదకు రాలే దెందుకు? నేను కన్నతల్లిని... నా బిడ్డను తొమ్మిది నెలలు మోసి కన్నాను. అయినా వారి చావుకు కారకురాలి నయ్యాను.

వాళ్ళు పసిబిడ్డలు... వాళ్ళ ప్రేమలు వ్యభిచారాన్ని ఆపలేవని వారికి తెలియదు.

బాబూ... ఈ శరీరాన్ని కోసి చూడండి...

మా రక్తపు రాగంతో నన్ను గొంతెత్తనివ్వండి...

అయ్యా... అమ్మా... ఏ స్త్రీ కూడా తనుగా వ్యభిచరించటానికి అంగీకరించదు బాబూ... ఆ రాక్షస రతిని మేం భరించలేం. మేమూ స్త్రీలమే... మాకూ ప్రేమ లున్నాయి. నా చిన్నారి చిరంజీవిని ఈ ప్రపంచంలోకి తేవటానికి ఎంత పోరాడానో నాకు తెలును. నాకే తెలును.

అయినా ఈ వ్యభిచార గృహాల వెనక ఉన్నది నేను కాదు. ఎవ రున్నారో ఆ పసివాళ్ళు చూడలేకపోవచ్చు. కానీ మీకు... మీకు... మీ కందరికీ తెలును. ఈ కోర్టులకు తెలును. పోలీసులకు తెలును. మీ రందరూ ఎవర్ని శిక్షిస్తున్నారు. దీని వెనక ఉన్నవారిని మీరు కదిలించలే రెందుకు?

ఈ వృత్తిలో అనుక్షణం రక్తపు చుక్కలు ధారపోస్తున్న వారి గురించి ఒక్కరు - ఒక్కరు మాట్లాడరేం. ఎందుకో మాకు తెలును. ఇదంత సజావుగా సాగటమే మీకు కావాలి. మాకోసం మీరు పోరాడనంతమాత్రాన మీ కొచ్చే ఓట్లు రాకమానవు.

జగన్నాథ రథచక్రాలు వచ్చేస్తున్నాయని మేం సంబరపడ్డాం... ఎక్క డున్నా యవి? ఎందుకని రావటంలే దవి? భూములు పంచండి, ఆస్తులు పంచండంటూ అరిచే వారంతా ఈ కొంపల గురించి మాట్లాడరే. వీటిమీద దాడి చెయ్యరే.

మా వెనక ఉన్న దెవరో అర్థం చేసుకోకుండా నేరం మోపినందుకు కన్నతల్లిగా క్రుంగిపోయినా వాడ్ని అర్థం చేసుకున్నా. ఈ వృత్తి మా చేతుల్లో లేనప్పుడు, మా చుట్టూ సంకెళ్ళు బిగుసుకుంటున్నప్పుడు నే నెలా మారాలి?

ఈ ఇంటినుండి బయట పడ్డా తిరిగి ఇక్కడికే చేరాలని వారికి చెప్పా లనుకున్నా...

నేనే చచ్చిపోయి వారిని బతికించా లనుకున్నా... కానీ వాళ్ళే తొందరపడ్డారు.

అయ్యా... ఈ గుండె లీ శోకాన్ని తట్టుకోలేవు...
నన్ను బహిరంగంగా ఉరితియ్యండి...
సంతోషంగా చచ్చిపోత...
నేను మరణించేలోగా ఒక్క విషయం చెప్పనివ్వండి...
నా గొంతు నులిమేయకండి...
నన్ను చూసి నవ్వుకోండి... తిట్టుకోండి..., శపించండి... మీ రేమైనా చెయ్యండి...
బాబూ...
నేను ఆడదాన్ని
నాకు మాతృత్వం కావాలి.
ప్రభువులూ...
నేను ఆడపడుచుని...
ఏ ఆడబిడ్డా తనకు తానుగా వ్యభిచరించదు...
దీని వెనక ఎవ రున్నారో మీకు తెలును... మహాత్ములూ...
వేశ్య బిడ్డల్ని ప్రేమించే దౌర్భాగ్యం వద్దు...
వాళ్ళ తలలు రైళ్ళ కింద పెట్టవద్దు...
మా కీ రాక్షస రతు లొద్దు...
అలాంటి రో జొస్తుందా?
జగన్నాథుని రథ చక్రాలంటూ వస్తాయా?
మమ్మల్నందరినీ వెలుగు దారిలోకి తీసుకుపోతయా... చెప్పండి...
బాబూ... అమ్మా... నాన్నా...
అన్నా... ప్రభూ... చెప్పండి...

ఆమె అలా మాట్లాడుతూనే ఉంది కంఠనాళాలు తెగేదాకా, గుండెలు బ్రద్దలయ్యేదాకా... ★